# అలంకార ప్రాయమైన మానవ హక్కుల కమీషన్లు

మానవహక్కులు రోజురోజుకు అడుగంటి పోతున్నాయని మానవహక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి, హైకోర్టు న్యాయ వాది కె.బాగోపాల్ ఆందోళన వ్యక్తం చేసారు. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమీషన్లు, మానవ హక్కుల కోర్టులు, సుప్రీం కోర్టు మార్గదర్శక సూత్రాలు ఉనికిలో ఉన్నప్పటికీ మానవ హక్కులు బ్రతికి బట్టకట్టడం లేదన్నారు. నగరంలో జరిగే ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బాలగోపాల్ 'న్యూస్‌లీడర్'తో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఇంటర్వ్యూ వివరాలు ఈవిధంగా వున్నాయి...

ప్రశ్న: జాతీయ, రాష్ట్ర మానవ హక్కులు కమీషన్ల పనితీరు ఎలా ఉంది?

జావాబు: జాతీయ, రాష్ట్రమానవ హక్కుల కమీషన్లకు చట్టంలో పరిమితమైన అధికారాలే ఉన్నాయి. ఫిర్యాదులను పరిశోధించడానికి కావలసిన యంత్రాంగం లేదు. ఫిర్యాదులమీద వివరణ ఆథారంగానే ఏదో ఒక నిర్ణం తీసుకోవడం జరుగుతున్నది. సమగ్ర పరిశోధనకు యంత్రాంగం ఏర్పాటు అధికారాలతో పాటు కేంద్ర, రాష్ట్ర పోలీసు శాఖల నుండి స్వతంత్రంగా ఉంచడం అవసరం. మానవ హక్కుల ఆదేశాలు అమలయ్యేలా చట్టంలో సవరణ తీసుకురావాలి.

ప్రశ్న : మానవ హక్కుల కోర్టులకున్న అధికారాలు ఏమిటి ?


కె.బాలగోపాల్

జవాబు : అలంకార ప్రాయమైన న్యాయస్థానాలుగా వున్నాయి. మానవ హక్కుల అతిక్రమణకు సంభందించిన నేరాలను విఛారించాలి అన్నారే కానీ ఆనేరాల జాబితాలను చట్టంలో పొందు పరచలేదు. నిర్ధిష్టమైన నేరారోపణలు లేకుండా ఎవ్వరినీ విచారించడం సాధ్యం కాదు. మానవ హక్కుల కోర్టులను పటిష్ఠంగా పని చేయాలంటే మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని సవరించి ఆచట్టం క్రింద గుర్తించిన నేరాల జాబితాను, శిక్షలను అందులో పొందు పరచాలి. 1993నుండి ఈ డిమాండ్‌ను దేశంలో గల అన్ని మానవ హక్కుల సంఘాలు చేస్తూన్నాయి. జాతీయ మనవ హక్కుల కమీషన్‌కు ఛైర్మన్ పదవిని చేపట్టిన అధికారులు రంగనాధమశ్రా నుండి ఎ.ఎస్.ఆనంద్ వరకు ఈదిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెడుతున్నా ఇప్పటి వరకు ఎటువంటి స్పందన రాలేదు.

ప్రశ్న : గిరిజన బెటాలియన్ ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరియైనదేనా?

జవాబు : ఎంతమాత్రం సరిఅయినది కాదు. నక్సలైట్లకు వ్యతిరేకంగా ప్రయోగించడానికి దీనిని ఉద్దేశించారని అర్థం అవుతున్నది. నక్సలైట్లకు బలమున్న ఆదివాసీలతోనే పోలీసు యంత్రాంగాన్ని తయారు చేసి వాళ్ళచేతనే దాడి చేయించాలనే ఆలోచన చాలా అభ్యంతరకరమైనది. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం తయారు చేసిన సల్వాజుడుమ్‌కు దీనికి మౌళికంగా తేడాలేదు.

ప్రశ్న : దేశంలో నక్సల్స్ సమస్యపై జాతీయ ప్రణాళికా సంఘం వేసిన 16మంది అనుభజ్ఞుల కమిటీకి మీరు ఏసూచనలు చెయ్యబోతున్నారు? మీరు నక్సల్ సమస్యను ఏవిధంగా చూస్తున్నారు?

జవాబు : ప్రణాళికా సంఘంకు చెయ్యవలసిన సూచనలలో అతిముఖ్యమైనది నక్సల్స్ ఉద్యమాన్ని ఏవింధంగా చూడాలనేది. ఆఉద్యమ వ్యవహార శైలి కారణంగా ప్రజలకు కొన్ని సమస్యలువస్తూ ఉండవచ్చుకానీ, ఆఉద్యమమే ఒక సమస్య కాదు. దానిని నక్సలైట్ సమస్య అనటమే సరిఅయినది కాదు. నక్సలిజం ఒక రాజకీయ ఉద్యమమం. అదిపార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రతిపాదిస్తున్నది. దీనికి అణగారిన ప్రజలలో విస్తృతమైన సామాజిక, ఆర్థిక పునాధ ఉంది. ఈపునాది పై నిలబడి బల ప్రయోగంద్వారా తన రాజకీయ లక్ష్యాన్ని సాధించడం కోసం నక్సలైట్ ఉద్యమం కృషి చేస్తున్నది. ఇందులో బల ప్రయోగం అనే అంశాన్ని ఎదుర్కోవడానికి మాత్రమే పోలీ సులు చట్టాన్ని ఉపయోగించాలి. అదికూడా ప్రజాస్వామిమ విలువల పరిధిలోనే ఉండాలి. మిగిలిన అంశాలను రాజకీయ, సామజిక, ఆర్థిక చర్యలు ద్వారామాత్రమే ఎదుర్కోవాలి బలప్రయోగం ద్వారా కాదు. (రోహిణి)